# నలుగురు ఆంధ్రుల మృతి

## వారిలో ముగ్గురు యువతులు

## బాధితుల్లో ఇద్దరు కాబోయే దంపతులు

### తప్పతాగి రాంగ్ రూట్‌లో వచ్చిన పోలీసు అధికారిణే ప్రమాదానికి కారణం



అనూష



నితీష్



అనిత

విజయవాడ, తిరువూరు, విశాఖపట్నం, హైదరాబాద్, న్యూస్‌టుడే: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ఆంధ్రులు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. విశాఖపట్నానికి చెందిన వీరపనేని అనిత లక్ష్మీ(23), విజయవాడకు చెందిన అనుమోలు అనూష(23), చింతా సత్య సుధాకర్(25), హైదరాబాద్‌వాసి ముప్పవరపు ప్రియదర్శిని(22) సంఘటనా స్థలంలోనే మరణించారు. విశాఖపట్నానికి చెందిన అడుసుమిల్లి నితీష్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో అనితతో నితీష్‌కు ఈ నెల 19నే నిశ్చితార్థమైంది. వచ్చే అక్టోబరులో వీరు పెళ్లిచేసుకోవాల్సి ఉంది. ఇంతలోనే విధి వీరిని విడదీసింది. మృతుల్లో ఒకరైన ప్రియదర్శిని సినీ నిర్మాత, ప్రముఖ బిల్డర్ ముప్పవరపు సత్యనారాయణ కుమార్తె.



సుధాకర్



ప్రియదర్శిని

మరణించిన ముగ్గురు విద్యార్థినులు ఇల్లినాయిస్‌లోని ఈస్ట్రన్ ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ చివరి సంవత్సరం చదువుతున్నారు. అక్కడే ఓ గది అద్దెకు తీసుకుని ఉంటున్నారు. సుధాకర్ ఇల్లినాయిస్‌లో ఎంఎస్ పూర్తి చేసి పార్ట్‌టైమ్ జాబ్‌లు చేస్తూ ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. అక్కడే ఉద్యోగం చేస్తున్న నితీష్‌తో కలిసి బృందంగా వారాంతపు సెలవులో గడిపేందుకు సెయింట్‌లూయిస్‌కు వెళ్లారు. భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి భోజనం చేసిన అనంతరం కారులో ఈ ఐదుగురూ సెయింట్‌లూయిస్ వైపు వెళుతున్నారు. వేకువ జామున వీరు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా తప్పుడు మార్గంలో ఒక కారు వచ్చి ఢీ కొట్టింది. మిస్సోరీలోని వెజ్ పేరెజ్ పట్టణంలో ఈ ప్రమాదం జరిగింది. కారు నడుపుతున్న నితీష్ మినహా మిగతా నలుగురు సంఘటనా స్థలంలోనే మరణించారు. ప్రమాదానికి కారణమైన కారును స్థానిక పోలీసు అధికారిణి క్రిషీ మిల్లర్(41) నడుపుతున్నట్లు హైవే పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన నితీష్, క్రిషి మిల్లర్‌లను